ప్రధాని మోదీని కలిసిని హర్యానా గవర్నర్

మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీని బుధవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిశారు. కుటుంబసభ్యులతో కలిసి పార్లమెంట్ భవనంలో ప్రధానిని తన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

- ముషీరాబాద్

విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

సమావేశంలో పాల్గొన్న తల్లుల సంఘం ప్రతినిధులు

అడ్డగుట్ట, జూన్ 26 : రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని తల్లుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం అడ్డగుట్ట బాబు జగ్జీవన్‌రామ్ భవనం లో తల్లుల సంఘం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమైన ప్పటికీ మండలంలో ఇంకా 159 మంది చిన్నారులు బడికి దూరంగా ఉంటున్నారని, వారిని బడికి తీసుకు రావాల్సిన బాధ్యత విద్యాశాఖదే నన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పా టు అసంతృప్తిగా ఉందని పేర్కొన్నా రు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో తల్లుల సంఘం కన్వీనర్ భాగ్యలక్ష్మి, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ స్వామి, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, ప్రతినిధులు జమున, రమాదేవి, పుష్ప, స్వరూప, ఎంవీఎఫ్ ఆర్గనైజర్లు ఎ.సువర్ణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవాలి

- సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్
- 159 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

బేగంపేట్ జూన్ 26: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం అందజేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ తాసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు మొత్తం 159 మందికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తలసాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడపడుచుల పెండ్లికి సాయం అందించాలనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి లక్షా నూట పదహారు రూపాయల ఆర్థిక సాయం అందించినట్లు గుర్తు చేశారు. ఈ పథకంతో లక్షలాది మంది పేదలు ఆర్థిక సాయం పొందారని అన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం కూడా అందజేస్తామని చెప్పారని, వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ పాండునాయక్, కార్పొరేటర్లు మహేశ్వరి, హేమలత, చీర సుచిత్ర, కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బేగంపేట్ : శ్యాంలాల్ బిల్డింగ్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు యాదగిరిగౌడ్ ఈనెల 17న మరణించాడు. కుటుంబాన్ని బుధవారం ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై యాదగిరిగౌడ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీహరి, డీవీ నరేందర్‌రావు,సి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

యాదగిరిగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

మెరుగైన చికిత్స కోసం ఎల్ఓసీ అందజేత

బంటు సోదరుడికి ఎల్ఓసీ అందజేస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

బొల్లారం,జూన్ 26: కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూబోయిన్‌పల్లి చిన్న తోకట్ట ప్రాంతానికి చెందిన కే. బంటు గత కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం బంటుకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 1,20,000ల ఎల్ఓసీ పత్రాన్ని ఆయన సోదరుడు సాల్మన్‌కు బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బోయిన్‌పల్లిలోని ఆయన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో అనుముల విజయ్, రిజ్వాన్, డేన్జిల్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా.. : కార్పొరేటర్

డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ అన్నారు. మయానిర్‌పట్టి, కుద్బిగూడ, చెప్పల్‌బజార్, సునార్‌గల్లి, వీరన్నగుట్ట, నింబోలి అడ్డా, బర్కత్‌పుర ప్రాంతాల్లో బుధవారంలో ప్రైషర్ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, మల్లికార్జున్, సుభాష్ పటేల్, బాబు, వాసు, నాగరాజు, సూరి, రేణుక, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, జూన్ 26

'లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించండి'

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసిన లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులు, హమాలీ బస్తీవాసులు

సికింద్రాబాద్, జూన్ 26: నియోజకవర్గంలోని హమాలీ బస్తీలో పెండింగ్‌లో ఉన్న 60 మంది లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు విషయంలో తగిన న్యాయం చేస్తానని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హామీ ఇచ్చారు. హమాలీబస్తీ గృహ నిర్మాణ పరిరక్షణ కమిటీ సభ్యులు ఇటీవల లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులను కలిసి మద్దతు కోరిన విషయం తెలిసిందే. ఈ మేరకు సమితి అధ్యక్షుడు పవన్‌కుమార్ గౌడ్ చొరవ తీసుకొని బస్తీవాసులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిశారు. గత పదేండ్లుగా 60 కుటుంబాలకు ఇండ్లు కేటాయించకపోవడంతో వారు అనేక ఇబ్బందుల పడుతున్నారని కలెక్టర్‌కు విన్నవించారు. బస్తీ వాసులకు తగిన న్యాయం చేస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. సమితి సభ్యులు అందజేసిన వినతిపత్రాన్ని హౌసింగ్ అధికారులకు పంపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బస్తీవాసులు రవి, నర్సింగ్‌రావు, సమితి సభ్యులు బాబురావు, కృష్ణ ముదిరాజ్, అశోక్‌చారి, అజిజ్, సాగర్ తదితరులు ఉన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 26: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 2 నుంచి నిర్వహించనున్నట్లు గతంలో ప్రకటించినప్పటికీ, పలు పరీక్షా తేదీలను మార్చినట్లు చెప్పారు. ఎంపీఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చేనెల 3నే ప్రారంభిస్తున్నప్పటికీ, సమయాలను మార్చినట్లు పేర్కొన్నారు. వివరాలకు www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏసీపీ

స్థానికులతో ప్రతిజ్ఞ చేపిస్తున్న ఏసీపీ జగన్, చిత్రంలో సీఐ, ఎస్సైలు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 26: మాదకద్రవ్యాలను వినియోగించడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసీపీ గ్యార జగన్ అన్నారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు బుధవారం రవీంద్రనగర్, పార్థీబస్తీల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ జగన్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం చకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. అనంతరం స్థానికులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐ రాజేందర్, ఎస్సైలు కాశీ, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

'గాంధీ'లో అభివృద్ధి పనుల పూర్తికి సహకరించండి

ఎంఎస్ఐడీసీ నూతన ఎండీ హేమంత్‌ను కలిసిన గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు

బన్సీలాల్‌పేట్, జూన్ 26 : టీజీ ఎంఎస్ ఐడీసీ నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి హేమంత్‌ను బుధవారం గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీ దవాఖానలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. రూ. 35 కోట్లతో అవయవ మార్పిడి కేంద్రం, రూ.15 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, రూ.12 కోట్లతో విద్యుత్ వైరింగ్ పనులు, రూ. 3.5 కోట్లతో ఫైర్ ఫైటింగ్ సిస్టమ్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు.

బ్రాహ్మణ బస్తీలో కార్పొరేటర్ పర్యటన

బ్రాహ్మణబస్తీలో జలమండలి అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, జూన్ 26: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను అధికారులతో కలిసి పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ హేమ తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలోని బ్రాహ్మణ బస్తీలో జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని, పైపుల లోపల చెత్త ఇరుక్కుపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. నూతన మ్యాన్‌హోల్ నిర్మించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 26: నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష కారణంగా నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయలేని కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల కొనుగోలు, లీక్‌లో భాగస్వామ్యం ఉన్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణలో విఫలమైన ఎన్‌టీఏను రద్దు చేయాలని, నీట్ పరీక్ష అవకతవకలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలన్నారు. లేనిపక్షంలో ఇతర విద్యార్థి సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నాగేశ్వర్‌రావు, అరుణ్ కుమార్, వికాస్, సుమంత్, రుక్మత్ పాషా, అంజి, కోటేశ్వర్, నగేశ్, శేఖర్, గోపి, నవాజ్, వీరయ్య, కార్తిక్, శంకర్, అభివర్మ, సురేశ్, చిట్టిబాబు, ప్రవీణ్‌నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గోవిందునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

అంబర్‌పేట, జూన్ 26 : గోల్నాక డివిజన్ గోవిందు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందుబాటులో ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ చైర్మన్ కంబర్తి ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బి.నర్సింగ్‌రావుయాదవ్, ప్రధాన కార్యదర్శి కుయ్య అరుణ్‌దాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సెట్ల గోపాల్, ఉపాధ్యక్షులు బొమ్మరాజు ఈశ్వర్, కోశాధికారి సెట్ల మురళి పాల్గొన్నారు.

బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

చిక్కడపల్లి, జూన్ 26 : బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి గాంధీనగర్ ఏసీపీ మొగులయ్య అన్నారు. మరో 10 రోజుల్లోనే ప్రారంభం కానున్న ఉత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అమ్మవారి దేవాలయ నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేవాలయాల నిర్వాహకులు పోలీసులు సూచనలు, నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటన

మెహిదీపట్నం : ముంపు సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. బుధవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే నానల్‌నగర్ డివిజన్‌లోని బుల్కాపూర్ నాలాను పరిశీలించారు.

జీహెచ్ఎంసీలో విలీనమే లక్ష్యం

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్

మారేడ్‌పల్లి, జూన్ 26: కంటోన్మెంట్ సివిలియన్ ప్రాంతాలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేశ్ అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతుందని, త్వరలో విలీనం కానున్నట్లు తెలిపారు. బుధవారం పికెట్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ గణేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర రక్షణశాఖ అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతం జీహెచ్ఎంసీలో విలీనం అయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం కేంద్ర రక్షణ శాఖ అధీనంలో కొనసాగుతుండడంతో కంటోన్మెంట్ ప్రాంతం పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడంలేదన్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి ఎ. గిరిధర్ ఆయా ప్రభుత్వాల సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని తమ అభిప్రాయం చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

పికెట్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను శాలువాతో సత్కరిస్తున్న కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రతినిధులు ఎబెల్, రవీందర్, తదితరులు

ఎమ్మెల్యేను సన్మానించిన వికాస్ మంచ్ ప్రతినిధులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు విలీన ప్రక్రియను ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రతినిధులు గడ్డం ఎబెల్, సంకి రవీందర్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వికాస్ మంచ్ ప్రతినిధులతో ఎమ్మెల్యే కంటోన్మెంట్ అభివృద్ధిపై చర్చించారు. ప్రతినిధులు ప్రభు గుప్త, శ్రీనివాస్, ఫసివుద్దిన్, అరుణ్ యాదవ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైదారాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేశ్

మారేడ్‌పల్లి : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని లడ్డీకాపూల్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కంటోన్మెంట్‌లోని మారేడ్‌పల్లి డబుల్ ఇండ్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులకు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

'రాజీవ్ రహదారి విస్తరణ పనులపై పునరాలోచించండి'

రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఉప్పలంచ అమర్‌నాథ్, కాలనీ వాసులు

మారేడ్‌పల్లి, జూన్ 26: జింఖానా మైదానం నుంచి కార్ఖానా మీదుగా తిరుమలగిరి వెళ్లే రాజీవ్ రహదారి విస్తరణ పనులపై పునరాలోచించాలని బుధవారం సచివాలయంలో రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌కు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి ప్రొటెక్ట్ రాజీవ్ రహదారి ప్రాపర్టీస్ అధ్యక్షుడు ఉప్పలంచ అమర్‌నాథ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. నగరంలో ఎక్కడ లేని విధంగా 200 ఫీట్ల రోడ్డు వెడల్పు చేసేందుకు అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయంతో తామంతా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంత్రికి వివరించారు. ఈ విషయాన్ని మరోసారి ఆలోచించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. 100 ఫీట్ల రోడ్డు వెడల్పునకు వ్యాపారులు, స్థానికులు సుముఖంగా ఉన్నారని, రెండు వందల ఫీట్ల వెడల్పునకు అధికారులు మార్కింగ్ చేస్తుండడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని మంత్రికి ఎమ్మెల్యే శ్రీ గణేశ్, కాలనీ వాసులు వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపినట్లు అమర్‌నాథ్ వెల్లడించారు. కాలనీ వాసులు కె. వెంకటేశం, సతీశ్ కుమార్ గుప్తా, ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.

నేనూ.. సర్కారు బడిలో చదివి పోలీస్‌నయ్యా!

బండిమ్మెట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఏసీపీ గోపాలకృష్ణ, తదితరులు

బేగంపేట్, జూన్ 26: 'తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి పోలీస్ అధికారి అయ్యానని'.. బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ అన్నారు. బుధవారం బేగంపేట్‌లోని బండిమ్మెట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రిటైర్డ్ హెచ్ఎం ఎం. రఘుసతీశ్‌తో కలిసి నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ గోపాలకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, ఇక్కడ చదివిన వారు ఎందరో ఉన్నతోద్యోగాలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక లక్ష్యం నిర్ణయించుకోని ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. రిటైర్డ్ హెచ్ఎం రఘుసతీశ్ మాట్లాడుతూ.. 2020లో తాను రిటైర్మెంట్ ప్రతి యేడు ఇద్దరు విద్యార్థులకు దత్తత తీసుకోని వారి చదువు, బట్టలు, ఫీజుల బాధ్యతను చూసుకుంటున్నానని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సైఫాబాద్ కళాశాల అభివృద్ధికి నిధులు

సుల్తాన్‌బజార్, జూన్ 26 : సైఫాబాద్ సైన్స్ కళాశాల అభివృద్ధికి ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ దాన కిశోర్ ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడంతో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలను బుధవారం సందర్శించిన దాన కిశోర్ పరిస్థితితులను సమీక్షించిన అనంతరం నూతన డైనేజీ లైన్ పనులకు రూ. పది లక్షలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణతో ఫోన్‌లో మాట్లాడి నిధులను విడుదల చేయించారు. బాయ్స్ హాస్టల్, ఓపెన్ జిమ్, గర్ల్ హాస్టల్‌లో ల్యాండ్ స్కేపింగ్‌ల ఆధునీకరణకు గాను మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి నిధులు విడుదల చేయించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జెమినీ కాలనీలో పర్యటించిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహా

ముషీరాబాద్, జూన్ 26 : రాంనగర్ డివిజన్ జెమినీ కాలనీలో డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహా తెలిపారు. బుధవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి జెమినీ కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు వీధి దీపాలు వెలుగడం లేదని, డ్రైనేజీ, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. సమస్యలను ఎమ్మెల్యే ముఠా గోపాల్, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పూజలు..

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీతారమేశ్

అడ్డగుట్ట, జూన్ 26 : మెట్టుగూడ డివిజన్‌లో నల్లపోచమ్మ, ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీతారమేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు.

నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులతో సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, జూన్ 26: చిలకలగూడ లోని కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, గౌడ్ శ్రీను, సాయి యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సికింద్రాబాద్ గంగపుత సంఘం నాయకులు హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణతోపాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

అలైడ్ హెల్త్ సైన్స్ మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలి

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, తదితరులు

చిక్కడపల్లి, జూన్ 26 : అలైడ్ హెల్త్ సైన్స్ మెడికల్ కోర్స్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు. బుధవారం చిక్కడపల్లిలోని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యాలయంలో విద్యార్థుల సమస్యలపై ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో 800 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఇప్పటికీ సరైన కోర్స్ సిలబస్ లేదని దీంతో మొదటి సంవత్సరం ఫలితాల్లో 97 శాతం మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు. ఇంటర్మీడియేట